తెలుగు దినపత్రిక
# డైలీ రిపోర్ట్
DAILY REPORT
ఎడిటర్: బక్క రవీందర్
సోమవారం 12, ఆగస్టు 2024

వీర హనుమాన్ మందిరంలో ఆసాంతం ఆసక్తిగా కొనసాగిన భగవద్గీత ప్రవచనం 3లో

సమస్య ఏదైనా
దాని వెనుక ఎవరున్నా...
నిజాన్ని నిర్భయంగా చూపిస్తాం
మీకు తెలిసిన ప్రజల సమస్యలు
మాకు తెలియజేయండి.
ఇండిపెండెంట్ జర్నలిజానికి
వేదిక.. మీ డైలీ రిపోర్ట్
ఫోన్ నెంబర్
8501919707



# పల్లెలకు మళ్లీ ఎన్ని'కళ'

◆ ఓటరు జాబితా తయారీకి ఆదేశాలు ◆ ఎంపీడీవోలు, ఎంపీవోలకు ఒకరోజు శిక్షణ పూర్తి ◆ గామ పంచాయతీ ఎన్నికలకు త్వరలోనే నగారా మోగనుంది.



**హైదరాబాద్:** స్థానిక ఎన్నికల నిర్వహణపై ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలిచ్చిన నేపథ్యంలో యంత్రాంగం ఏర్పాట్లలో నిమగ్నమైంది. పంచాయతీ ఎన్నికలకు సంబంధించి కసరత్తు సైతం ప్రారంభమైంది. ఎన్నికల నిర్వహణలో ప్రధానమైన వార్డుల విభజనపై ప్రభుత్వం మొదటగా దృష్టి సారించింది. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లోని గ్రామ పంచాయతీల్లో వార్డుల వారీగా ఓటరు జాబితాను తయారు చేయాలని అధికారులు ఆదేశించారు. ఇందుకు సంబంధించి ఇటీవల జిల్లా ప్రాజెక్టు మేనేజరు, కంప్యూటర్ ఆపరేటర్లకు హైదరాబాద్‌లో శిక్షణ కూడా పూర్తి అయింది.

కాగా.. శిక్షణ పొందిన మాస్టర్ ట్రైనర్లతో జిల్లాలోని ఎంపీడీవో, ఎంపీవోలు, పంచాయతీ కార్యదర్శులకు గురువారం శిక్షణ ఇచ్చారు. ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల ఓటరు జాబితా ఆధారంగా వార్డుల విభజన చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు సంబంధించి పార్లమెంట్ ఎన్నికల ఓటరు జాబితాను అందించాలని ఎన్నికల సంఘానికి ప్రభుత్వం లేఖ రాసింది. ఎన్నికల సంఘం నుంచి నియోజకవర్గం, మండలాలు, గ్రామాల వారీగా ఓటరు జాబితా రాగానే వార్డుల వారీగా విభజన చేయాలని నిర్ణయించింది. వార్డుల విభజనకు సంబంధించి పాటించాల్సిన మార్గదర్శకాల పై మాస్టర్ ట్రైనర్లకు హైదరాబాద్‌లో శిక్షణ ఇచ్చారు. ఒకే కుటుంబం అంతా ఒకే వార్డు పరిధిలో ఉండేలా విభజన చేయాలని ప్రధానంగా ప్రభుత్వం ఆదేశించింది. గత ఎన్నికల సమయంలో ఒక కుటుంబంలో ఓటర్లు రెండు, మూడు వార్డుల్లో ఉండడం, కొన్ని చోట్ల ఇతర గ్రామాల్లోనూ ఓటరుగా నమోదు అయి ఉండ డం లాంటివి ప్రభుత్వం గుర్తించింది. ఈ క్రమంలో ఒక కుటుంబానికి చెందిన ఓటర్లను అంతా ఒక వార్డు పరిధిలోకే వచ్చేలా విభజన చేయనున్నారు. ఈ క్రమంలో రెండు గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ, ఆశా, గ్రామ పంచాయతీ సిబ్బంది సమన్వయం చేసుకొని జాబితా తయారు చేయా లని సూచించా రు. ఓటరు లిస్ట్‌లో కుటుంబ సభ్యులం తా ఒకే వరుస క్రమంలో ఉం డేలా చూసుకో వాలని ప్రభుత్వం సూచించింది. ఇందు కోసం ప్రత్యేకమైన సాఫ్ట్‌వేర్‌ను ప్రభుత్వం సిద్ధం చేసింది. ఆ సాఫ్ట్‌వేర్ ద్వారా వార్డుల విభజన చేయనున్నారు. కాగా.. వార్డుల విభజనకు ప్రభుత్వం ఎలాంటి గడువు విధించలేదు. గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, సర్పం చి ఎన్నికలను మూడు విడతలుగా ప్రభుత్వం నిర్వహించనుంది. ఒకే సారి ఎన్నికలు నిర్వహిం చేందుకు సిబ్బంది సరిపడకపోవ డంతో మూడు విడతలుగా ఎన్నికల ను నిర్వహిస్తుంటారు. జిల్లాలో 281 గ్రామ పంచాయతీలు, 2564 వార్డులకు ఎన్నికలు జరుగు తాయి. పంచాయతీ ఎన్నికలకు

మిగతా 2లో

# రైతులకు గుడ్ న్యూస్..

◆ 109 రకాల పంటల వంగడాలను విడుదల చేసిన ప్రధాని



**ఢిల్లీ:** దేశంలో రైతుల సంక్షేమమే లక్ష్యంగా కేంద్రం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రైతన్నల ఆదాయాన్ని పొంపొందించడమే లక్ష్యంగా 109 రకాల పంటల వంగడాలను విడుదల చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ ఆదివారం ఢిల్లీలో వీటిని విడుదల చేశారు%వ్యవసాయ ఉత్పాదకత, రైతుల ఆదాయాన్ని పెంపొందించడమే లక్ష్యంగా ప్రధాని నరేంద్ర మోదీ ఆదివారం సరికొత్త విత్తనాలను విడుదల చేశారు. వ్యవసాయ, ఉద్యానవన పంటల్లో అధిక దిగుబడినిచ్చే, రకరకాల వాతావరణల పరిస్థితిని తట్టుకునేలా ఈ బయోఫోర్టిఫైడ్ విత్తనాలను తయారు చేశారు.

వ్యవసాయ ఉత్పాదకత, రైతుల ఆదాయాన్ని పెంపొందించడమే లక్ష్యంగా ప్రధాని నరేంద్ర మోదీ ఆదివారం సరికొత్త విత్తనాలను విడుదల చేశారు. వ్యవసాయ, ఉద్యానవన పంటల్లో అధిక దిగుబడినిచ్చే, రకరకాల వాతావరణల పరిస్థితిని తట్టుకునేలా ఈ బయోఫోర్టిఫైడ్ విత్తనాలను తయారు చేశారు.ఢిల్లీలోని ఇండియన్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో అధిక దిగుబడినిచ్చే 109 రకాల పంటల వంగడాలను ప్రధాని మోదీ విడుదల చేశారు. 109 రకాల వంగడాలలో 61 పంటల్లో

మిగతా 2లో

# హైదరాబాద్‌లో అమెజాన్ వెబ్ సర్వీసెస్ విస్తరణ..

- ఫలించిన మంత్రి శ్రీధర్‌బాబు చర్చలు
- కాలిఫోర్నియాలో అమెజాన్‌తో మంత్రి శ్రీధర్‌బాబు చర్చలు ఫలవంతం
- అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ
- అమెజాన్‌కు హైదరాబాద్‌లో ఇప్పటికే ప్రపంచంలోనే అతిపెద్ద కార్పొరేట్ భవనం



**అమెరికా:** హైదరాబాద్ తన సేవలను మరింతగా విస్తరించాలని అమెజాన్ వెబ్ సర్వీసెస్ (ఏడబ్ల్యూఎస్) ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఇందులో భాగంగా ఏఐ/ఎంఎల్ సేవల కోసం కొత్తగా హైపర్‌స్కేల్ డేటా సెంటర్ ఏర్పాటుతోపాటు మరిన్ని సేవలు అందించేందుకు రెడీ అవుతోంది. డేటా సెంటర్ సౌకర్యాలతోపాటు వర్క్‌ఫోర్స్‌ను విస్తరించేందుకు పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి కనబరిచింది. కాలిఫోర్నియాలోని పాలో ఆల్టోలో ఏడబ్ల్యూఎస్ డేటా సెంటర్ ప్లానింగ్ అండ్ డెలివరీ ఉపాధ్యక్షుడు కెర్రీ పర్సన్‌తో తెలంగాణ ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి డీ శ్రీధర్‌బాబు నేతృత్వంలోని తెలంగాణ ప్రతినిధి బృందం సమావేశమైంది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణలో అమెజాన్ డేటా సెంటర్ కార్యకలాపాలకు పటిష్టమైన ఊతం ఇస్తామని ఒప్పించారు.

హైదరాబాద్‌లో అమెజాన్‌కు ప్రపంచంలోనే అతిపెద్ద కార్పొరేట్ భవనం ఉంది. అమెజాన్ తన డెడికేటెడ్ ఎయిర్ కార్గో నెట్‌వర్క్ 'అమెజాన్ ఎయిర్'ను గతేడాది హైదరాబాద్‌లో ప్రారంభించింది. ఇప్పుడు ఏడబ్ల్యూఎస్

మిగతా 2లో

# మూడో విడత రుణమాఫీకి రెడీ !!



**హైదరాబాద్:** మూడో విడత రుణమాఫీ నిధులతో సర్కార్ రైతులను రుణవిముక్తం చేసేందుకు సన్నద్ధమైంది. రాష్ట్ర వ్యాప్తంగా మూడు విడతల్లో రైతు రుణమాఫీ చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. మొదటి విడతలో 11,34,421 మంది రైతులుకు రూ.6,034.96 కోట్లు విడుదల చేసింది. రెండో విడతలో లక్షన్నర లోపు రుణాలు కలిగిన 6,40,223 మంది రైతులకు రూ.6,190.01 కోట్లు విడుదల చేసింది. మూడో విడతలో లక్షన్నర నుంచి రెండు లక్షలు రుణం కలిగిన 17,75,235 మంది రైతులకు రూ.12,224.98 కోట్లు రుణమాఫీని ప్రభుత్వం చేయనుంది.

నిర్దేశిత గడువుకల్లా రుణ మాఫీ పూర్తి చేయాలన్న సంకల్పంతో ఉన్న రాష్ట్ర సర్కారు అందుకు అవసరమైన నిధులను సమకూర్చుకోవడంపై దృష్టి సారించింది. ఈమేరకు మూడో విడత రుణ మాఫీ కోసం నిధులను సిద్ధం చేసుకుంటోంది. ఇప్పటికే ప్రభుత్వం రెండు విడతల్లో లక్షన్నర రూపాయల వరకు అప్పు ఉన్న రైతుల బ్యాంకు ఖాతాల్లో రూ.12,225 కోట్లు జమ చేసింది. మూడో విడతలో రుణమాఫీ కోసం రూ.12,224.98 కోట్లు మేర నిధులు అవసరమవుతాయని ప్రభుత్వం భావిస్తోంది. మూడో విడత రుణ మాఫీని ఆగస్టు 15న అమలు చేయనున్నట్టు సర్కారు ప్రకటించింది.

ఈ నేపథ్యంలో అందుకు అవసరమైన నిధులను సమకూర్చుకుంటోంది. ఈ నెల

మిగతా 2లో

# బంగ్లాదేశ్‌లో హిందువుల భారీ ర్యాలీ

- ◆ హిందూ కమ్యూనిటీపై దాడులకు నిరసనగా ఆందోళన
- ◆ ఢాకా, చిట్టగాంగ్ నగరాల్లో భారీ ర్యాలీలు నిర్వహణ
- ◆ సంఘీభావంగా పాల్గొన్న విద్యార్థి సంఘాలు
- ◆ మైనారిటీల దాడులు చేయవద్దని పిలుపునిచ్చిన తాత్కాలిక ప్రభుత్వ సారథి యూనస్



**బంగ్లాదేశ్ :** బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా రాజీనామా చేసి భారత్‌కు పారిపోయినా దేశంలో పరిస్థితులు సద్దుమణగడం లేదు. మైనారిటీలమైన తమపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ లక్షలాది మంది శనివారం రోడ్లపైకి వచ్చి భారీ ర్యాలీలు నిర్వహించారు. రాజధాని ఢాకా, రెండవ ప్రధాన నగరమైన చిట్టగాంగ్‌లో వారు భారీ నిరసనలు చేపట్టారు. ర్యాలీల్లో ఏడు లక్షల మంది హిందువులు పాల్గొన్నారని కథనాలు వెలువడుతున్నాయి. మైనారిటీలను వేధించిన వారిపై దర్యాప్తును వేగవంతం చేయాలని హిందువులు కోరారు. మైనారిటీలకు పది శాతం పార్లమెంట్ స్థానాలు కేటాయించాలని, మైనారిటీ రక్షణ చట్టాన్ని అమలు చేయాలని వారు నినాదాలు చేశారు. మైనారిటీల ఆందోళనకు సంఘీభావం వ్యక్తంచేస్తూ నిరసనలోని విద్యార్థులతో సహా వేలాది మంది ముస్లిం నిరసనకారులు కూడా ర్యాలీల్లో పాల్గొన్నారు.ఈ భారీ ర్యాలీతో

మిగతా 2లో

# కాలువల్లోకి నీటిని విడుదల చేయండి

**- హరీశ్ రావు**

- బీజేపీకి ఆంధ్రా తీపి అయితే... తెలంగాణ చేదు అయిందా?: హరీశ్ రావు ఆగ్రహం
- తెలంగాణకు కాంగ్రెస్, బీజేపీలు తీరని అన్యాయం చేశాయని విమర్శ
- ఆరు గ్యారెంటీల పేరుతో అబద్ధాలు చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్న మాజీ మంత్రి



**సిద్దిపేట:** సిద్దిపేట నియోజకవర్గం లోని రంగనాయక సాగర్‌లో ఇటీవల నె మిడ్ మానేరు ద్వారా నీటి పంపింగ్ జరిగింది. రిజర్వాయర్ లోని నీటిని కాలువలకు వదిలేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలనీ నీటిని విడుదల చేయాలనీ మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ఇరిగేషన్ అధికారులను కోరారు. సిద్దిపేట ఇరిగేషన్

మిగతా 2లో

# హైదరాబాద్ నుండే రాష్ట్రానికి అధిక ఆదాయం : మంత్రి కిషన్‌రెడ్డి



**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రానికి వచ్చే ఆదాయంలో 80 శాతం హైదరాబాద్ నగరం నుంచే వస్తోందని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. అయినప్పటికీ ఆ ఆదాయాన్ని రాష్ట్ర ప్రజల అవసరాలకు ఆశించిన స్థాయిలో వినియోగించడం లేదని విమర్శించారు. ఆదివారం జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో కిషన్ రెడ్డి మాట్లాడుతూ దేశానికి హైదరాబాద్ నగరం అతి ముఖ్యమైనదని అన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థలో హైదరాబాద్ స్థానం చాలా

మిగతా 2లో

# రాజకీయాల కోసం రాష్ట్ర ప్రయోజనాలు తాకట్టు పెట్టవద్దు : కెటిఆర్

- ◆ పభుత్వ హామీలను పెడచెవిన పెడితే ప్లాంట్ విస్తరణ ప్రణాళిక నిలిపేస్తామన్న అమరరాజా
- ◆ పెట్టుబడిదారులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని ఆశిస్తున్నానన్న కేటీఆర్
- ◆ రాజకీయ విభేదాలతో తెలంగాణకు నష్టం జరగకూడదని వ్యాఖ్య



**హైదరాబాద్:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతీసేలా మాట్లాడవద్దని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఆయన ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. ముఖ్యమంత్రి పదేపదే రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందని అంటున్నారని, ఇలా అనడం సరికాదన్నారు. రాజకీయ విభేదాలతో తెలంగాణకు నష్టం జరగకూడదని సూచించారు. పెట్టుబడి దారులకు ఇచ్చిన

మిగతా 2లో

# పార్లమెంటరీ దర్యాప్తుపై మోడీకి భయం: రాహుల్ గాంధీ



2

# "ఎస్సీ ల వర్గీకరణ సాధించుకొని ఈ నెల 13న హైదారాబాద్ కు వస్తున్న మంద కృష్ణ మాదిగకు ఘన స్వాగతం తెలపడం కోసం ప్రతి మాదిగ బిడ్డ తరలి రావాలి ...

- కాడిగల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ
- ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు.



**శంకర్ పల్లి ఆగస్టు 10(డైలీ రిపోర్ట్):** ఎస్సీల వర్గీకరణ సుప్రీంకోర్టు ద్వారా సాధించుకొని ఢిల్లీ నుండి హైదరాబాద్ కు వస్తున్న మంద కృష్ణ మాదిగకు ఘన స్వాగతం పలకడానికి పార్టీలకతీతంగా సంఘాలకు అతీతంగా ప్రతి మాదిగ బిడ్డ హైదరాబాదుకు లక్షలాదిగా తరలిరావాలని ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కాడిగల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ విజ్ఞప్తి చేశారు. ఆయనా మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో ఎస్సీల వర్గీకరణ కోసం 30 ఏళ్లుగా మాదిగలు చేసిన పోరాటంలో సుప్రీంకోర్టు ద్వారా న్యాయం గెలిచి మాదిగలకు మరియు ఉప కులాలకు రావలసిన న్యాయమైన రిజర్వేషన్ వాటా దక్కుతుందని అన్నారు. ఎస్సీల వర్గీకరణ కోసం జరిగిన పోరాటంలో అమరులైన మాదిగ బిడ్డలకు మరియు ఎస్సీల వర్గీకరణ కోసం గత 30 ఏళ్లుగా అలుపెరుగకుండా రాజీ పడకుండా మాదిగల భవిష్యత్తు కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగకు ఈ విజయం అంకితం అని ఆయన అన్నారు. ఎస్సీల వర్గీకరణకు తమ సంపూర్ణ సహకారమందించిన ప్రధానమంత్రి మోడీ కేంద్ర హెూం మంత్రి అమిత్ షా గార్లకు కృతజ్ఞతలు తెలిపారు. మాదిగల చిరకాల ఆకాంక్ష అయిన ఎస్సీల వర్గీకరణను సుప్రీంకోర్టు ద్వారా సాధించుకొని లక్షలాదిమంది మాదిగలకు బంగారు భవిష్యత్తు అందించిన మాదిగ జాతి ఆత్మగౌరవపతాక మందా కృష్ణ మాదిగ ఈనెల 13న విజయంతో ఢిల్లీ నుండి హైదరాబాద్ కు వస్తున్న నేపథ్యంలో ప్రతి మాదిగ బిడ్డ హైదరాబాద్ కు వచ్చి మంద కృష్ణ మాదిగ గారికి ఘనస్వాగతం పలకాలని విజ్ఞప్తి చేశారు.

# వీర హనుమాన్ మందిరంలో ఆసాంతం ఆసక్తిగా కొనసాగిన భగవద్గీత ప్రవచనం

- ప్రవచన కర్త చౌడి రవితేజ ఆధ్వర్యంలో వారం రోజులు కొనసాగిన భగవద్గీత ప్రవచనం





**శంకర్ పల్లి ఆగస్టు11(డైలీ రిపోర్ట్):** శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలోని 14వ వార్డులో గల వీర హనుమాన్ దేవాలయంలో చివరి రోజు అయినా ఆదివారం రోజున భగవద్గీత ప్రవచనం ఆసాంతం ఆసక్తిగా కొనసాగింది.ప్రవచనం కర్త చౌడి రవితేజ పంతులు ఆధ్వర్యంలో, కాలనీవాసుల సహకారంతో గత వారం రోజులుగా నిత్యం భగవద్గీత ప్రవచనం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఆగస్టు 5వ తారీఖు మొదలైన భగవద్గీత ప్రవచనం,నిన్న అనగా ఆదివారం రోజు వరకు నిర్వహించడం జరిగింది. ఈ భగవద్గీత ప్రవచన కార్యక్రమంలో మున్సిపల్ పరిధిలోని భక్తులు పాల్గొని, తమ భక్తుని చాటుకున్నారు. చివరి రోజు అయినా ఆదివారం రోజు భగవద్గీత ప్రవచనం ముగిసిన తర్వాత రుక్మిణి కళ్యాణం కన్నుల పండుగ జరిగింది. ఈ కళ్యాణానికి మహిళలు పెద్ద ఎత్తున హాజరై, రుక్మిణి కళ్యాణ మహెూత్సవంలో భక్తిలో మునిగిపోయారు. కళ్యాణ అనంతరం భక్తులు కాలనీ వాసులు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని,భోజన తాంబూలాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గుండా శంకరప్ప, మారుతి నగర్ కాలనీ వాసులైన హరిహరన్, అశోక్, రాజు, వెంకటపతి, జగన్నాథం, ప్రవీణ్ కుమార్, ప్రవీణ్ రెడ్డి మరియు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కుంటలను తలపిస్తున్న పొన్నగుట్ట తండా రోడ్లు

- చినుకుపడితే రోడ్లన్నీ అధ్వానం - గుంతలమయంగా రోడ్లు
- వాహనదారులు, పాదాచారులకు తీవ్ర ఇబ్బందులు:

శంకర్‌పల్లి మండలం ఎస్టి సెల్ కాంగ్రెస్ నాయకుడు రమేష్ నాయక్



**శంకర్‌పల్లి ఆగస్టు 11(డైలీ రిపోర్ట్):** ఇటీవల కురిసిన వర్షాలకు శంకర్‌పల్లి మండలం పరిధిలోని పొన్నగుట్ట తండా వెళ్లే రోడ్డు గుంతలో నీళ్లు నిలిచి చిన్న కుంటలా తలపిస్తోందని శంకర్‌పల్లి మండల ఎస్టీ సెల్ కాంగ్రెస్ నాయకులు రమేష్ నాయక్ అన్నారు. ఈ సందర్భంగా రమేష్ నాయక్ మాట్లాడుతూ చిన్న పాటి వర్షంతోనే నీరు నిల్వఉండటంతో అటు వాహనదారులు, ఇటు పాదాచారులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వచ్చే రెండు నెలల్లో వర్షాలు పడే అవకాశాలు ఉండటంతో సంబంధిత అధికారులు స్పందించి, రోడ్డు మరమ్మతులు చేపట్టాలని ఆయన కోరారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గ్రామానికి వెళ్లే రోడ్డు మరమ్మతుల పనులు వెంటనే ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని పొన్నగుట్ట తండా కాంగ్రెస్ నాయకులు శంకర్, చందు, విజయ్, ఈశ్వర్, వి శంకర్ గ్రామస్తులు కోరారు.

# పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే : కాలే యాదయ్య



**చేవెళ్ల ఆగస్టు 11: (డైలీ రిపోర్ట్) :** చేవెళ్ల జడ్పిటిసి కృష్ణారెడ్డి గారు మల్కాపూర్ గేటు వద్ద నూతనంగా నిర్మించిన పద్మావతి కన్వెన్షన్ హాల్ పూజా కార్యక్రమంలో పాల్గొన్న లిస్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య గారులిమరియు మాజీ సర్పంచ్ పొడవు శ్రీనివాస్ గారు స్థానిక నాయకులు పాల్గొన్నారు.


# ఫలించిన ఎంపీ కడియం కావ్య కృషి




**వరంగల్ ఆగస్టు 11(డైలీ రిపోర్ట్) :** వరంగల్‌లో వెల్నెస్ సెంటర్ ఏర్పాటు చేయాలని పార్లమెంట్ సమావేశాల సందర్భంగా ఎంపీ డా.కడియం కావ్య చేసిన ప్రయత్నం ఫలించింది. వరంగల్‌కు కేంద్ర ప్రభుత్వం ఆరోగ్య పథకం కింద వెల్నెస్ సెంటర్ మంజూరు అయింది. వెల్నెస్ సెంటర్ ఏర్పాటుతో ఉద్యోగులకు లాభం చేకూరుతుందని ఎంపీ కడియం కావ్య చెప్పుకొచ్చారు. ఎంపీకి ఉద్యోగులు శు భాకాంక్షలు తెలియజేశారు.

# యూకే అల్లర్లు: చిన్నారుల హత్యకు తీవ్రవాద లింకులు లేవని పోలీసులు చెప్పినా ఈ ఆందోళనలు హింసాత్మకంగా ఎందుకు మారాయి?










ఇంగ్లండ్ ఉత్తర ప్రాంతంలోని సముద్రతీర పట్టణం సౌత్‌పోర్ట్‌లో, ఒక డ్యాన్స్ క్లాస్‌లో ముగ్గురు బాలికల హత్య యూకేలో దశాబ్దకాలంలో ఎన్నడూలేనంతగా తీవ్ర హింసకు దారితీసింది.ఇంగ్లండ్‌తో పాటు ఉత్తర ఐర్లాండ్‌లోని పట్టణాలు, నగరాల్లో చెలరేగిన హింసకు అతివాద, వలసవాద వ్యతిరేక భావజాలం ఆజ్యం పోశాయి.

ఈ అల్లర్లకు వ్యతిరేకంగా వేలాది మంది ఒకచోటుకి చేరి ర్యాలీలు నిర్వహించారు.జూలై 29న సౌత్‌పోర్ట్‌లో జరిగిన టేలర్ స్విఫ్ట్ థీమ్డ్ డ్యాన్స్, యోగా పార్టీలో కత్తితో దాడి చేయడంతో బెబె కింగ్(6), ఎల్సీ డాట్ స్టాన్‌కోంబ్(7), ఎలైస్ డా సిల్వా అగ్వియర్(9) చనిపోయారు. ఈ ఘటనలో 8 మంది చిన్నారులతో పాటు మరో ఇద్దరికి గాయాలయ్యాయి.మరుసటి రోజు, సమీపంలోని ఓ గ్రామంలో 17 ఏళ్ల యువకుడిని అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. దీనిని తీవ్రవాదంతో సంబంధమున్న ఘటనగా పరిగణించడం లేదని పోలీసులు చెప్పారు.దాడి జరిగిన కొద్దిసేపటికే నిందితుడు 2023లో సముద్రమార్గం ద్వారా యూకేకి వచ్చిన శరణార్థి అని, అతని పేరు ఇదేనంటూ సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం జరిగింది. దానితోపాటు నిందితుడు ముస్లిం అంటూ పుకార్లు కూడా వచ్చాయి. %వాస్తవానికి, అనుమానితుడు వేల్స్‌లో రువాండా తల్లిదండ్రులకు జన్మించిన వ్యక్తిగా బీబీసీ సహా ఇతర మీడియా సంస్థలు రిపోర్ట్ చేశాయి."తప్పుడు సమాచారం, నిర్ధారించని విషయాలను" ప్రచారం చేయొద్దని పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఆ మరుసటి రోజు, సౌత్‌పోర్ట్ బాధితులకు సంతాప సూచికంగా వెయ్యి మందికిపైగా హాజరయ్యారు. అనంతరం స్థానిక మసీదు సమీపంలో హింస చెలరేగింది. అక్కడకు వచ్చిన వారు మసీదుపై, అక్కడున్న పోలీసులపై రాళ్లు, బాటిళ్లు, టపాసులు విసిరేశారు. పోలీస్ వ్యాన్‌ను తగలబెట్టడంతో 27 మంది ఆస్పత్రి పాలయ్యారు.ఈ హింసపై తీవ్ర నిరసన వ్యక్తమైంది. చిన్నారుల మరణాలను "తమ రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకునేందుకు దుండగులు అక్కడికి వెళ్లారు" అని స్థానిక ఎంపీ ప్యాట్రిక్ హర్లీ చెప్పారు. అయితే, "సౌత్‌పోర్ట్ పట్టణంలో అల్లరిమూకల దోపిడీ"ని ప్రధాన మంత్రి సర్ కీర్ స్టార్మర్ ఖండించారు.టెలిగ్రాం మెసేజింగ్ యాప్‌లో వలస వ్యతిరేక రీజనల్ చానెళ్లలో ర్యాలీ గురించి చర్చ జరిగింది.

ఈ హింసాత్మక ఘటనల్లో ప్రస్తుతం నిషేధంలో ఉన్న అతివాద గ్రూపు ఇంగ్లిష్ డిఫెన్స్ లీగ్ (ఈడీఎల్) మద్దతుదారులు పాల్గొన్నట్లు భావిస్తున్నామని పోలీసులు తెలిపారు.సౌత్‌పోర్ట్ అల్లర్లు జరిగిన మరుసటి రోజు, లండన్, హార్టిల్‌పూల్, మాంచెస్టర్‌లలో హింసాత్మక నిరసనలు చెలరేగాయి. సౌత్‌పోర్ట్ అల్లర్ల తరహాలోనే ఇవి జరిగినట్లు పోలీసులు తెలిపారు. వారం రోజుల పాటు ఇవి కొనసాగాయి. చాలామంది మసీదులు, శరణార్థులు ఉండే హెూటళ్లను లక్ష్యంగా చేసుకున్నారు.వీటివెనక ప్రత్యేకించి ఎలాంటి సంస్థ లేనప్పటికీ, ఇన్‌ఫ్లూయెన్సర్లు ఆ దిశగా సంకేతాలు పంపినట్లు ప్రధాన సోషల్ మీడియా గ్రూపులు, చిన్నచిన్న పబ్లిక్ గ్రూపులపై బీబీసీ చేసిన విశ్లేషణ తెలియజేస్తోంది.


ఎక్కువ సంఖ్యలో ఫాలోవర్లు ఉన్న చాలామంది ఇన్‌ఫ్లూయెన్సర్లు అతివాదులతో పాటు అతివాదులతో ఎలాంటి సంబంధం లేని సామాన్యుల గ్రూపుల్లోనూ నిందితుడి గురించి తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేశారు.ఈడీఎల్ వ్యవస్థాపకుడు, అతివాద కార్యకర్త, దోషిగా తేలిన నేరస్తుడు టామీ రాబిన్సన్ (అసలు పేరు స్టీఫెన్ యాక్స్‌లీ లెన్నాన్) తన లక్షల మంది ఫాలోయెర్లకు ఉద్రేకం కలిగించే సందేశాలను తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు.ఎక్స్‌లో యాక్స్‌లీ లెన్నాన్‌తో సంబంధమున్న మరో ఇన్‌ఫ్లూయెన్సర్ మొదటగా దేశవ్యాప్త నిరసనలకు పిలుపునిచ్చారు. ఆయన లార్డ్ సిమన్' పేరుతో పోస్టులు చేస్తుంటారు.సౌత్‌పోర్ట్ దాడి తర్వాత దక్షిణ తీరంలోని ప్లైమౌత్ నుంచి ఈశాన్య ప్రాంతంలోని సందర్‌ల్యాండ్ వరకు ఇంగ్లండ్ అంతటా అల్లర్లు చెలరేగాయి. ఉత్తర ఐర్లాండ్‌లోని బెల్ఫాస్ట్‌లో కూడా అల్లర్లు జరిగాయి.మసీదులపై మూకుమ్మడి దాడులు చేశారు. శరణార్థుల వసతి గృహాలపై దాడి చేశారు. కార్లు, భవనాలతో పాటు లైబ్రరీకి నిప్పుపెట్టారు. దుకాణాల్లో చొరబడి దోపిడీలు చేశారు.దక్షిణ బెల్ఫాస్ట్‌లో వలస వ్యతిరేక నిరసనకారులు, జాత్యంహకార వ్యతిరేక నిరసనకారులు ప్రదర్శనకు దిగడంతో సిటీ హాల్ బయట ఉద్రిక్తతలకు దారితీసింది.

ఇందులో రేసిస్ట్ ఎలిమెంట్స్( జాత్యహంకార భావజాలం ఉన్నవారు) పాల్గొన్నట్లు ఒక జడ్జి చెప్పారు. తలపై దాడి చేసిన ఘటనను జాతివిద్వేషంతో చేసిన నేరంగా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఆగస్టు 8, గురువారం వరకూ ఈ అల్లర్లలో వంద మందికిపైగా పోలీసులు గాయపడినట్లు పోలీస్ ఫెడరేషన్ హెడ్ టిఫనీ లించ్ అంచనా వేశారు. కొందరు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.ఈ హింసాకాండ యూకే వెలుపల కూడా ఆందోళనకు కారణమైంది. ఇప్పటికే ఆస్ట్రేలియా, భారత్, మలేషియా, నైజీరియా వంటి దేశాలు ప్రయాణ మార్గదర్శకాలను (ట్రావెల్ అడ్వైజరీ) జారీ చేశాయి. ప్రజలు నిరసనలకు దూరంగా ఉండాలని, అప్రమత్తంగా ఉండాలని సూచించాయి.అల్లర్లకు సంబంధించి ఆగస్టు 6 నాటికి 400 మందికి పైగా అరెస్టు చేశారు. ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని పోలీసులు చెబుతున్నారు.

అరెస్టైన వారిలో 11 ఏళ్లలోపు పిల్లలు కూడా ఉన్నారు."అతివాద దుండగులు" అంటూ ప్రధాని సర్ కీర్ ఖండించారు. దీనికి కారణమేదైనా ఈ హింసలో పాల్గొన్నవారు, ఆన్‌లైన్‌లో రెచ్చగొట్టిన వారికి శిక్షలు పడేలా చేస్తామని, ఇలాంటి చర్యలకు పాల్పడినందుకు వారు చింతించాల్సి వస్తుందని కీర్ స్టార్మర్ స్పష్టం చేశారు.స్పెషలిస్ట్ ఆఫీసర్ల "స్టాండింగ్ ఆర్మీ" ఈ అల్లర్లను అదుపులోకి తెస్తుందని, పోలీసు బలగాలు హింసాత్మక ఘటనలకు పాల్పడిన గ్రూపులకు సంబంధించిన నిఘా వివరాలను పంచుకుంటుందని ప్రభుత్వం తెలిపింది.ఆన్‌లైన్‌లోని తప్పుడు సమాచారాన్ని తొలగించేందుకు, తప్పుడు సమాచారం వ్యాప్తి జరగకుండా సోషల్ మీడియా కంపెనీలతో సంప్రదింపులు చేస్తున్నట్లు తెలిపింది.ఈ హింసాత్మక ఘటనల్లో పాల్గొన్నవారికి శిక్ష పడేలా చేస్తామని, వారికోసం మరో 500 జైళ్లను అందుబాటులోకి తెస్తామని పేర్కొంది.

# మూసీ కోసం నిధుల వేట

- ప్రపంచ బ్యాంక్ సాయం పొందేలా సంప్రదింపులు అయినా దక్కని ప్రోత్సాహకాలు



**హైదరాబాద్:** లక్షన్నర కోట్ల ప్రాజెకు1500 కోట్లు కేటాయింపు. దశల వారీగా పెరిగిన లక్ష కోట్ల రూపాయలను ఖర్చు చేస్తూ థేమ్స్ తరహాలో మూసీని తీర్చిదిద్దుతామంటూ చెప్పుకున్న ప్రభుత్వం.. ఇప్పుడు నిధుల కోసం తండ్లాడుతోంది. చేతి నిండా డబ్బులు లేకున్నా బ్యాంకుల నుంచి అప్పులు తెచ్చి.. ప్రయోజనాలు లేని మూసీలో కుమ్మరించేందుకు సన్నాహాలు చేస్తోంది.ఇప్పటికే మూడు నెలల్లో వ్యవధిలో లక్ష కోట్లకు అంచనా వ్యయం పెంచడంపై ఆర్థిక, సామాజికవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాజాగా, కనీసం తాగునీటి అవసరాలనూ తీర్చలేని మూసీ పేరిట అప్పులు తెచ్చేందుకు ప్రపంచ బ్యాంక్ చుట్టూ కాంగ్రెస్ ప్రభుత్వం చక్కర్లు కొడుతుండటం తీవ్ర విమర్శలకు తావిస్తోంది. 55 కిలోమీటర్లు మేర విస్తరించిన మూసీ నది సుందరీకరణ పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం లక్షన్నర కోట్లు ఖర్చు చేసేందుకు ఉన్న అవకాశాలన్నింటినీ పరిగణనలోకి తీసుకుంటోంది.భారీ అంచనా వ్యయానికి తగినట్లు బడ్జెట్‌లో అరకొర నిధులు కేటాయించి మూసీ పేరిట అప్పులు తెచ్చే పనిలో పడింది. దశల వారీగా మూసీని డెవలప్ చేస్తామంటూనే ప్రాజెక్టు కోసం భారీగా ఖర్చు చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తోంది. ఈ క్రమంలో ప్రపంచ బ్యాంక్ నుంచి రూ. 5వేల కోట్ల నిధులను కోరుతోంది. పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా విదేశీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్‌రెడ్డి బృందం%ౌ% ప్రపంచ బ్యాంక్‌ను ప్రసన్నం చేసుకునే పనిలో పడింది.

**కేటాయింపులు లేవు..**

లక్షన్నర కోట్లతో మురుగునీరు ప్రవహించే మూసీని మెరిపిస్తామని చెప్పిన ప్రభుత్వం%ౌ% తాజాగా బడ్జెట్‌లో అత్తెసరు నిధులతో సరిపెట్టింది. కేవలం రూ. 1500 కోట్లను కేటాయించి వాటితోనే బృహత్తరమైన ప్రణాళికలను రూపొందించేందుకు ఖర్చు చేస్తామని వ్యాఖ్యానించింది. హైదరాబాద్ నగరంలో పెట్టుబడులకు ఐనానిక్‌గా మూసీని తీర్చిదిద్దుతామని చెబుతూనే ప్రాజెక్టును అప్పులు చేసి మొదలుపెట్టనున్నది.తక్కువ ఖర్చులోప్రాజెక్టును చేపట్టేలా పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు గతంలోనే దాదాపు రూ.16వేల కోట్లతో బీఆర్ఎస్ ప్రభుత్వం రూపొందించిన ప్రణాళికలను కూడా కాంగ్రెస్ సర్కారు పక్కనపెట్టేసింది. కనీసం బడ్జెట్‌లోనైనా భారీ మొత్తంలో కేటాయింపులు చేయకుండా అప్పులతోనే ప్రాజెక్టును చేపట్టేలా రేవంత్ సర్కారు యోచిస్తోంది. కానీ ప్రభుత్వం చేయి చాచినంత వేగంగా అక్కడి నుంచి స్పందన లేదని, వరల్డ్ బ్యాంక్ ప్రాధాన్యతలు వేరే అంశాలపై ఉన్నాయని తెలుస్తోంది.

**చంద్రబాబు తరహాలో..**

మూసీ నది పేరిట భారీ మొత్తంలో ప్రపంచ బ్యాంక్ నుంచి నిధుల సమీకరణపై ఆర్థిక నిపుణులు పెదవి విరుస్తున్నారు. ఆర్థిక సాయం పేరిట నిబంధనలను పాటించాల్సిన పరిస్థితులు తలెత్తుతాయని హెచ్చరిస్తున్నారు. అయితే మూసీ కోసం వరల్డ్ బ్యాంక్‌ను ఆశ్రయించడం వెనుక వేరే ప్రయోజనాలు ఉన్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఫోర్త్ సిటీ పేరిట భారీ మొత్తంలో నిధుల సమీకరించుకునే క్రమంలో%ౌ% ముందుగా మూసీ సుందరీకరణతో వరల్డ్ బ్యాంక్ వైపు అడుగులు వేసి ఉండొచ్చని నిపుణులు భావిస్తున్నారు.

పదేండ్లలో ఏనాడూ వరల్డ్ బ్యాంక్ సాయం అందిన దాఖలాలు లేని సందర్భంలో ఏపీ సీఎం చంద్రబాబు తరహాలో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి వ్యహరిస్తున్నారన్న విమర్శలు వస్తున్నాయి. అసలు మూసీ పేరిట ఇంతగా కసరత్తు చేయాల్సిన అవసరమే లేదని, ముందుగా తక్కువ వ్యయంతో మూసీని పరిరక్షించుకునేలా ప్రణాళికలపై దృష్టి పెట్టాలని సామాజిక, ఆర్థికవేత్తలు సూచిస్తున్నారు.

# రైతులకు గుడ్ న్యూస్..

34 క్షేత్ర పంటలు, 27 ఉద్యాన పంటలు ఉన్నాయి. ఢిల్లీలోని ఇండియన్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో అధిక దిగుబడినిచ్చే 109 రకాల పంటల వంగడాలను ప్రధాని మోదీ విడుదల చేశారు. 109 రకాల వంగడాలలో 61 పంటల్లో 34 క్షేత్ర పంటలు, 27 ఉద్యాన పంటలు ఉన్నాయి.ఈ విత్తనాల్లో.. పొలాల్లో పండే పంటల విషయానికొస్తే.. మినుము, నూనెగింజలు, చిక్కుడు, చెరకు, పత్తి సహా ఇతర పంటలు ఉన్నాయి. అలాగే ఉద్యాన పంటల విషయానికొస్తే, వివిధ రకాల పండ్లు, కూరగాయలు, సుగంధ ద్రవ్యాలు, పువ్వులు, ఔషధ పంటలు ఉన్నాయి. ఈ విత్తనాల్లో.. పొలాల్లో పండే పంటల విషయానికొస్తే.. మినుము, నూనెగింజలు, చిక్కుడు, చెరకు, పత్తి సహా ఇతర పంటలు ఉన్నాయి. అలాగే ఉద్యాన పంటల విషయానికొస్తే, వివిధ రకాల పండ్లు, కూరగాయలు, సుగంధ ద్రవ్యాలు, పువ్వులు, ఔషధ పంటలు ఉన్నాయి. ఈ సందర్భంగా ప్రధాని మోదీ రైతులతో పాటు శాస్త్రవేత్తలతో కాసేపు మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రధాని వారితో పలు అంశాలపై చర్చించారు.ఇక షకాహార లోపంలేని భారతదేశాన్ని రూపొందించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఈ సందర్భంగా ప్రధాని మోదీ రైతులతో పాటు



శాస్త్రవేత్తలతో కాసేపు మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రధాని వారితో పలు అంశాలపై చర్చించారు. ఇక షకాహార లోపం లేని భారతదేశాన్ని రూపొందించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. మధ్యాహ్న భోజనం, అంగన్‌వాడీల వంటి అనేక ప్రభుత్వ కార్యక్రమాలతో అనుసంధానం చేయడం ద్వారా బయో ఫోర్టిఫైడ్ రకాల పంటలను ప్రోత్సహించడంపై కేంద్ర ప్రభుత్వం దృష్టిసారించింది. దీంతో రైతులకు మంచి ఆదాయం



రావడంతోపాటు పారిశ్రామికవేత్తలకు కొత్త అవకాశాలు లభిస్తాయని కేంద్రం అంచానవేస్తోంది. మధ్యాహ్న భోజనం, అంగన్‌వాడీల వంటి అనేక ప్రభుత్వ కార్యక్రమాలతో అనుసంధానం చేయడం ద్వారా బయో ఫోర్టిఫైడ్ రకాల పంటలను ప్రోత్సహించడంపై కేంద్ర ప్రభుత్వం దృష్టిసారించింది. దీంతో రైతులకు మంచి ఆదాయం రావడంతోపాటు పారిశ్రామికవేత్తలకు కొత్త అవకాశాలు లభిస్తాయని కేంద్రం అంచానవేస్తోంది.

# బంగ్లాదేశ్‌లో హిందువుల భారీ ర్యాలీ

ఢాకా నగరంలో మూడు గంటల పాటు ట్రాఫిక్ స్తంభించిపోయింది. కాగా, అమెరికా, యుకెలలో కూడా ఇటువంటి నిరసనలు జరిగాయి. కాగా, షేఖ్ హసీనా రాజీనామా చేయాలని కోరుతూ దేశవ్యాప్తంగా హింసాత్మక ఆందోళనలు జరిగిన విషయం విదితమే. ఈ హింసాకాండలో మైనారిటీ వర్గాలపై 205 పైగా దాడులు జరిగాయి. ఎక్కువగా హిందువులపైనే దాడులు జరిగాయి. వందలాది మంది హిందువులపైన, వారి ఇళ్లు, వ్యాపారాలపైన కూడా దాడులు జరిగాయి. అనేక మంది గాయపడ్డారు.

ఇద్దరు హిందు నాయకులు హింసకు బలి అయ్యారు. అంతే కాదు. పలు హిందు దేవాలయాలు కూడా ధ్వంసమయ్యాయని కథనాలు వెలువడుతున్నాయి. దీనితో వేలాది మంది బంగ్లాదేశ్ హిందువులు పొరుగున ఉన్న భారత్‌కు పారిపోయినట్లు సమాచారం.దేశంలో మైనారిటీ వర్గాలపై జరుగుతున్న దాడులను బంగ్లాదేశ్ మధ్యంతర ప్రభుత్వ సారథి ముహమ్మద్ యూనస్ ఖండించారు. ఈ దాడులను హేయనీయమైన విగా ఆయన అభివర్ణించారు. హిందు, క్రిస్టియన్, బౌద్ధ కుటుంబాల ను దాడుల నుంచి రక్షించాలని ఆయన నిరసనలు చేపడుతున్న విద్యార్థులు, విద్యార్థి సంఘాలకు పిలుపు ఇచ్చారు. 'వారు కూడా దేశ ప్రజలే కదా! మీరు దేశాన్ని రక్షించగలిగారు. మరికొన్ని కుటుంబాలను రక్షించలేరా? వారు నా సోదరులు. ఎవరూ వారికి హాని చేయవద్దు. మనం అంతా కలసి పోరాడాం. కలసి జీవిద్దాం' అని యూనస్ పిలుపు ఇచ్చారు.బంగ్లాదేశ్ ప్రధానమంత్రి పదవికి షేక్ హసీనా రాజీనామా చేసి భారత్‌కు పారిపోయి వచ్చినా అక్కడి పరిస్థితులు చల్లారడం లేదు. మైనారిటీలైన తమపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ లక్షలాది మంది హిందువులు నిన్న (శనివారం) రోడ్లపైకి వచ్చి భారీ ర్యాలీలు నిర్వహించారు. రాజధాని ఢాకా, రెండవ ప్రధాన నగరమైన చిట్టగాంగ్‌లో భారీ నిరసనలు చేపట్టారు. ఈ ర్యాలీల్లో సుమారు 7 లక్షల మంది హిందువులు పాల్గొన్నారంటూ కథనాలు వెలువడుతున్నాయి.మైనారిటీలను వేధించిన వారిపై దర్యాప్తును వేగవంతం చేయాలని హిందువులు డిమాండ్ చేశారు.

మైనారిటీలకు 10 శాతం పార్లమెంటు స్థానాలు కేటాయించాలని, మైనారిటీ రక్షణ చట్టాన్ని అమలు చేయాలని నినాదాలు చేశారు. మైనారిటీల ఆందోళనకు సంఘీభావం తెలుపుతూ నిరసన తెలుపుతున్న విద్యార్థులతో సహా వేలాది మంది ముస్లిం నిరసనకారులు కూడా ర్యాలీల్లో పాల్గొన్నారు. ఈ భారీ ర్యాలీతో ఢాకా నగరంలో 3 గంటలపాటు ట్రాఫిక్ స్తంభించిపోయింది. కాగా అమెరికా, యూకేలలో కూడా ఇలాంటి నిరసనలు జరిగాయి.కాగా షేక్ హసీనా రాజీనామా చేయాలంటూ దేశవ్యాప్తంగా హింసాత్మక ఆందోళనలు జరిగిన విషయం తెలిసిందే. ఈ హింసాకాండలో మైనారిటీ వర్గాలపై 205 కంటే ఎక్కువ దాడులు జరిగాయి. ఎక్కువగా హిందువులపైనే దాడులు జరిగాయి. వందలాది మంది హిందువులపై, వారి ఇళ్లు, వ్యాపారాలపై కూడా దాడులు జరిగాయి. చాలామంది గాయపడ్డారు. ఇద్దరు హిందూ నాయకులు హింసకు బలయ్యారు. అంతేకాదు అనేక హిందూ దేవాలయాలు కూడా ధ్వంసమయ్యాయని కథనాలు వెలువడుతున్నాయి. దీంతో వేలాది మంది బంగ్లాదేశ్ హిందువులు పొరుగున ఉన్న భారత్‌కు పారిపోయి వచ్చారు. దేశంలో మైనారిటీ వర్గాలపై జరుగుతున్న దాడులను బంగ్లాదేశ్ మధ్యంతర ప్రభుత్వ సారధి ముహమ్మద్ యూనస్ శనివారం ఖండించారు.

ఈ దాడులను హేయమైన చర్యలుగా ఆయన అభివర్ణించారు. హిందూ, క్రిస్టియన్, బౌద్ధ కుటుంబాలను దాడుల నుంచి రక్షించాలంటూ నిరసనలు చేపడుతున్న విద్యార్థులు, విద్యార్థి సంఘాలకు పిలుపునిచ్చారు. "వాళ్లు కూడా ఈ దేశ ప్రజలే కదా?. మీరు దేశాన్ని రక్షించగలిగారు.

మరి కొన్ని కుటుంబాలను రక్షించలేరా?. వారు నా సోదరులు. ఎవరూ వారికి హాని చేయవద్దు. మనమంతా కలిసి పోరాడాం. కలిసి జీవిద్దాం" అని యూనస్ పిలుపునిచ్చారు.

## మూడో విడత రుణమాఫీకి రెడీ !!

బహిరంగ మార్కెట్ నుంచి ప్రభుత్వం రూ.3,000 కోట్ల అప్పును సేకరించింది. తాజాగా మరో రూ.3,000 కోట్ల అప్పు కోసం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు ఇండెంట్ పెట్టింది. 11 ఏళ్ల కాల పరిమితితో రూ.1,000 కోట్లు, 14 ఏళ్ల కాల పరిమితితో రూ.1,000 కోట్లు, 21 ఏళ్ల కాల పరిమితితో రూ.1,000 కోట్ల ఈ రుణాన్ని తీసుకోనుంది. ఈ నెల 13న ఆర్బీఐ నిర్వహించే ఈవేలం ద్వారా ఈ అప్పును తీసుకుంటుంది. దీంతో ఆగస్టు 15నాటికి రూ.6,000 కోట్లు సమకూర్చుకోనుంది.జులై, ఆగస్ట్ నెలలు రైతులకు చారిత్రకంగా నిల్చాయి. దేశంలోనే రూ.31 వేల కోట్లు రుణమాఫీ చేసి తెలంగాణ రికార్డ్ సృష్టించింది. రైతులకు ఫుల్ టైం సెటిల్‌మెంట్ చేసి రుణమాఫీ చేసి చూపించనుంది. కాగా గత సర్కార్ చేసిన అప్పులకు నెలకు రూ.6 వేల కోట్లు మిత్తి చెల్లిసున్న ప్రభుత్వం ఇప్పటి వరకు రూ.43 వేల కోట్లను గత సర్కార్ చేసిన అప్పులకు చెల్లింపులు చేసింది.

## హైదరాబాద్ నుండే రాష్ట్రానికి అధిక ఆదాయం:మంత్రి కిషన్‌రెడ్డి

గొప్పదని కొనియాడారు. గత ఇరవై, ముప్పై ఏళ్లుగా నగరం గణనీయంగా అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు. ముఖ్యంగా ఐటీ, ఫార్మా, విద్యా, రక్షణ, రియల్ ఎస్టేట్ వంటి రంగాలు పురోగతిలో దూసుకుపోతున్నాయని అన్నారు.(రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడక పోయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు అన్ని రకాల సహాయం చేయడానికి ముందుటుందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పాటయ్యాక రాష్ట్ర ఆదాయంలో 80 శాతం ఒక్క హైదరాబాద్ నగరం నుండే వస్తుందని అన్నారు. ఈ ఆదాయాన్ని సక్రమంగా ఉపయోగించుకుంటే ప్రజలకు సంబంధించిన అనేక అభివృద్ధి పనులు పూర్తి చేయవచ్చునని అన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రజల గురించి ఆలోచన చేయకుండా వారి స్వంత ప్రయోజనాలకు రాష్ట్ర ఆదాయాన్ని ఖర్చు పెట్టుకుంటున్నారని మండిపడ్డారు.

## పార్లమెంటరీ దర్యాప్తుపై మోడీకి భయం: రాహుల్ గాంధీ

**ఢిల్లీ:** సెబీచైర్‌పర్సన్ మాధబీ బచ్‌పై యుఎస్ షార్ట్ సెల్లర్ హిండెన్‌బర్గ్ రీసర్చ్ తాజాగా చేసిన ఆరోపణలపై లోక్‌సభలోని ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఆదివారం తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. సెక్యూరిటీల క్రమబద్ధీకరణ సంస్థ చిత్తశుద్ధి 'బాగా దెబ్బ తిన్నది' అని ఆయన ఆరోపించారు. ఆరోపణలపై జెపిసి దర్యాప్తునకు ప్రధాని నరేంద్ర మోడీ ఎందుకు భయపడుతున్నారో ఆ సంస్థ ఇటీవలి నివేదిక తేటతెల్లం చేస్తున్నదని రాహుల్ అన్నారు. అదానీ గ్రూప్‌నకు సంబంధించిన ఆఫ్‌షోర్ నిధుల్లో సెబీ చీఫ్ మాధబీ బచ్‌కు వాటాలు ఉన్నందున ఆ గ్రూప్‌పై చర్యకు సెబీ వెనుకాడుతున్నదని తాము అనుమానిస్తున్నామని పేర్కొంటూ హిండెన్‌బర్గ్ రీసర్చ్ శనివారం రాత్రి తాజా నివేదిక విడుదల చేసింది.చిన్న రిటైల్ మదుపరుల సంపదను పరిరక్షించే బాధ్యత గల సెబీ చిత్తశుద్ధి దాని చైర్‌పర్సన్‌పై ఆరోపణలతో తీవ్రంగా దెబ్బ తిన్నది' అని రాహుల్ 'ఎక్స్'లో వీడియో సందేశంలో పేర్కొన్నారు. సెబీ చైర్‌పర్సన్ ఇంకా ఎందుకు రాజీనామా చేయలేదో దేశంలోని మదుపరులు తెలుసుకోవాలని అనుకుంటున్నారని కూడా ఆయన అన్నారు. మదుపరులు తమ కష్టార్జితాన్ని నష్టపోతే ఎవరు జవాబుదారీ అవుతారు ప్రధాని మోడీయా లేక సెబీ చైర్‌పర్సనా లేక గౌతమ్ అదానీనా? అని రాహుల్ అడిగారు. కొత్తగా, అత్యంత తీవ్రమైన ఆరోపణలు వెలుగు చూసిన దృష్ట్యా సుప్రీం కోర్టు మళ్లీ ఈ వ్యవహారాన్ని సు మోటోగా పరిశీలిస్తుందా అని కూడా రాహుల్ ప్రశ్నించారు. జెపిసి దర్యాప్తు గురించి, అది బహిర్గతం చేసే అంశాల గురించి ప్రధాని మోడీ ఎందుకు భయపడుతున్నారో ఇప్పుడు సుస్పష్టం అవుతోందని రాహుల్ అన్నారు.

## రాజకీయాల కోసం రాష్ట్ర ప్రయోజనాలు తాకట్టు పెట్టవద్దు : కెటిఆర్

హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని ఆశిస్తున్నట్లు చెప్పారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలతో తెలంగాణలో సెల్ తయారీ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తున్నామని, కానీ ఈ హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం పెడచెవిన పెడితే మాత్రం ప్లాంట్ విస్తరణ ప్రణాళికను నిలిపివేస్తామని అమరరాజా బ్యాటరీ అండ్ మొబిలిటీ చైర్మన్ గల్లా జయదేవ్ హెచ్చరించినట్లుగా వార్తలు రావడంపై కేటీఆర్ స్పందించారు. ఇందుకు సంబంధించిన వార్తను ట్వీట్ చేస్తూ... ప్రభుత్వానికి సూచన చేశారు.తెలంగాణలో రూ.9500 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకుగాను అమరరాజాను ఒప్పించేందుకు ఎంతో కష్టపడ్డామని కేటీఆర్ తెలిపారు. ప్రభుత్వం అనేది పాలసీ కొనసాగింపును నిర్ధారించాల్సిన సంస్థగా వ్యవహరించాలని... కానీ రాజకీయ విభేదాల వల్ల తెలంగాణ బాధపడకూడదని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో పెట్టుబడిదారులందరికీ గౌరవం ఇస్తుందని ఆశిస్తున్నానంటూ ట్వీట్ చేశారు.వాస్తవానికి దేశంలోనే అత్యధిక తలసరి ఆదాయం కలిగిన శక్తివంతమైన రెవెన్యూ మిగులు రాష్ట్రంగా తెలంగాణ ఉందని, కానీ అప్పుల ఊబిలో కూరుకుపోయి ందని ముఖ్యమంత్రి అనడం సరికాదన్నారు. ఇప్పటికే కేన్స్ టెక్నాలజీ తెలంగాణ నుంచి గుజరాత్‌కు వెళ్లిపోవడం, కార్నింగ్ ప్లాంట్‌ను చెన్నైకి పోగొట్టుకోవడం చూశామని, ఇప్పుడు అమరరాజా వెళ్లిపోతే అది విపత్తుతో సమానమని హెచ్చరించారు. తెలంగాణ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీసే విధంగా సిఎం మాట్లాడవద్దని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ విజ్ఞప్తి చేశారు. దేశంలోనే అత్యధిక తలసరి ఆదాయం కలిగిన శక్తిమంతమైన రెవెన్యూ మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణ, అప్పుల ఊబిలో కూరుకుపోయిందని, ఎయిడ్స్, క్యాన్సర్ వ్యాధిగ్రస్తులతో సమానం అంటూ హాస్యాస్పద ప్రకటనలు చేయడం మానేయాలని కెటిఆర్ ఎక్స్ వేదికగా సిఎంకు హితవు పలికారు. రాష్ట్ర ప్రయోజనాలకు తీవ్ర నష్టం చేసే ఇలాంటి ప్రకటనలు సిఎం చేయవద్దని విజ్ఞప్తి చేశారు. తమ మధ్య ఉన్న రాజకీయ విభేదాల వల్ల తెలంగాణకు నష్టం జరగకూడదని కెటిఆర్ ఆకాంక్షించారు. తమ హయాంలో పెట్టుబడిదారులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం గౌరవిస్తుందని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో రూ.9,500 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు అమర్ రాజాను ఒప్పించేందుకు గతంలో చాలా కష్టపడ్డామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలోకి వచ్చే పెట్టుబడిదారులందరికీ సముచిత గౌరవం కల్పిస్తారని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం అనేది పాలసీ కొనసాగింపును నిర్ధారించాల్సిన సంస్థగా ఉండాలని వివరించారు. గతంలో కేన్స్ టెక్నాలజీ రాష్ట్రం నుంచి గుజరాత్‌కు వెళ్లిపోయిందని, ఇప్పుడు కార్నింగ్ ప్లాంట్, అమర్ రాజా కంపెనీలు చెన్నైకి వెళ్లిపోతే అది విపత్తు అని హెచ్చరించారు.

రాజకీయ ప్రయోజనాలకోసం రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టటం ఎంతమాత్రం మంచిది కాదని, ప్రభుత్వ పాలసీలు పెట్టుబడులను ఆకర్షించేందుకు అనుగుణంగా కొనసాగించాలని కోరారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని అమరరాజా సంస్థ ఇతర ప్రాంతాలకు తరలిపోకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. వారికి గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను కొనసాగించాలని, లేదంటే మరిన్ని సంస్థలు రాష్ట్రాన్ని వదిలే పరిస్థితి వస్తుందని అన్నారు.

## కార్పొరేట్, రాజకీయ వర్గాల్లో హిండెన్‌బర్గ్ నివేదిక ప్రకంపనలు

గతేడాది జనవరిలో అదానీ గ్రూప్‌పై సంచలన ఆరోపణలు చేసిన హిండెన్‌బర్గ్.. 18 నెలల తర్వాత మళ్లీ అదే గ్రూప్ లక్ష్యంగా మరో బాంబు పేల్చింది. అది కూడా సెబీ చైర్‌పర్సన్‌ను టార్గెట్ చేస్తూ.. సంచలన ఆరోపణలతో నివేదిక రిలీజ్ చేసింది. ఇది ఇప్పుడు దేశంలో ట్రేడ్ వర్గాలతో పాటు రాజకీయ వర్గాల్లోనూ పెద్ద దుమారమే రేగుతోంది. 'సమ్‌థింగ్‌బిగ్ సూన్ ఇండియా' అంటూ భారత స్టాక్‌మార్కెట్ ఇన్‌వెస్టర్స్‌లో గుబులు రేపిన హిండెన్‌బర్గ్.. సంచలన ప్రకటన చేసింది. గతేడాది అదానీ గ్రూప్‌పై సంచలన నివేదిక విడుదల చేసి.. ఆ కంపెనీ షేర్లు భారీగా పతనమవడానికి కారణమైన హిండెన్‌బర్గ్.. ఇప్పుడు ఏకంగా సెబీ చీఫ్ మాధబి పురి బచ్‌తో పాటుఆమె భర్తపై సంచలన ఆరోపణలు చేసింది. అదానీ గ్రూప్ స్టాక్స్‌ని ఆర్టిఫీషియల్‌గా పెంచేందుకు ఉపయోగించిన మారిషస్‌అఫ్‌షోర్ ఫండ్స్‌లో మాధబి, ధవల్‌బచ్‌కు వాటాలు ఉన్నాయంటూ తాజాగా నివేదిక ఇచ్చింది. అదానీ సోదరుడు వినోద్ అదానీ పెట్టుబడులు పెట్టిన సంస్థల్లో సెబీ చీఫ్ మాధబి పురి, ఆమె భర్త ధవల్ కూడా పెట్టుబడులు పెట్టారని ఆరోపించింది. సెబీ చైర్‌పర్సన్‌గా మాధబి బాధ్యతలు చేపట్టడానికి కొన్నిరోజుల ముందు, అంటే 2017 మార్చి 22న ఆమె భర్త ధవల్ మారిషస్‌ను సంప్రదించినట్లు హిండెన్‌బర్గ్ తాజాగా ఆరోపించింది. గ్లోబల్ డైనమిక్ ఆపర్చునిటీస్ ఫండ్‌లో పెట్టుబడులు పెట్టడానికి ట్రైడెంట్ ట్రస్ట్ అనే మారిషస్ ఫండ్ అడ్మినిస్ట్రేటర్‌ను ధవల్ సంప్రదించినట్లు-హిండెన్‌బర్గ్ ఆరోపించింది. తన భార్య పేరుమీద ఉన్న ఆస్తులను బదలాయించి, వాటికి తానే ఆథరైజ్డ్ పర్సన్‌గా ఉంటానంటూ ధవల్ చెప్పారన్న అంశాన్ని హిండెన్‌బర్గ్ తెరమీదకు తెచ్చింది. మారిషస్ సంస్థలో ధవల్ పెట్టుబడుల నికర విలువ 10 మిలియన్ డాలర్లు, అంటే 83 కోట్ల రూపాయలని హిండెన్‌బర్గ్ చెబుతోంది. అదానీ గ్రూప్‌పై సరిగా విచారణ చేయకపోవడానికి కూడా ఇదే కారణమంటూ హిండెన్‌బర్గ్ ఆరోపించింది. ఈ ఆరోపణలే ఇప్పుడు ప్రకంపనలు పుట్టిస్తున్నాయి.అయితే హిండెన్‌బర్గ్ ఆరోపణలను సెబీ చైర్‌పర్సన్ మాధబి పురి, ఆమె భర్త ధవల్ తోసిపుచ్చారు. ఈ ఆరోపణల్లో ఎలాంటి వాస్తవం లేదు. అవన్నీ నిరాధారమని ప్రకటన విడుదల చేశారు. తమ జీవితం తెరిచిన పుస్తకమనీ.. ఆర్థిక వ్యవహారాల వివరాలను ఎప్పటికప్పుడు సెబీకి ఇస్తూనే ఉన్నట్టు చెప్పుకొచ్చారు.హిండెన్‌బర్గ్ లేవనెత్తిన అంశాలతో తమకు సంబంధం




లేదని గౌతమ్ అదానీ నేతృత్వంలోని అదానీ గ్రూప్ తెలిపింది. సెబీ చీఫ్‌తోనూ, ఆమె భర్తతోనూ తమకు ఎలాంటి వ్యాపారపరమైన సంబఒధం లేదని గౌతమ్ అదానీ గ్రూప్ తెలిపారు. నియంత్రణ సంస్థల నిబంధనల ప్రకారం తాము పారదర్శక విధానాలను అవలంబిస్తున్నట్లు అదానీ గ్రూప్ స్పష్టం చేసింది.ఇక రాజకీయపక్షాలు సైతం ఈ వివాదంలోకి ఎంటరయ్యాయి. హిండెన్‌బర్గ్ చేసిన ఆరోపణలపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ చేత విచారణ జరిపించాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. సెబీ వంటి సంస్థల విశ్వసనీయతను కాపాడాలంటే జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేయాల్సిందేనని కాంగ్రెస్ ఎంపీ మనీష్ తివారి కోరారు.ఇక ఆమ్ ఆద్మీ అయితే.. ఏకంగా ప్రధాని మోదీ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తోంది. హిండెన్‌బర్గ్ రెండు నివేదికలతో.. సెబీకి, అదానీకి మధ్య లింకులు ఉన్నాయని ఆ పార్టీ ఎంపీ సంజయ్ సింగ్ ఆరోపించారు. హిండెన్‌బర్గ్ ఆరోపణలపై దర్యాప్తు చేయాలని గతంలోనే సుప్రీంకోర్టు ఆదేశిస్తే.. ఈ దర్యాప్తు ఎక్కడికి వెళుతుందో చెప్పలేమని సెబీ అనడాన్ని ఆమ్‌ఆద్మీ ఎంపీ సంజయ్‌సింగ్ తప్పుబట్టారు.ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను బీజేపీ గట్టిగానే తిప్పికొడుతోంది. దేశంలో ఆర్థిక ఆత్మనిర్భరత కోసం తాము పనిచేస్తుంటే, ఆర్థిక అరాచకం ప్రబలడానికి కాంగ్రెస్, ఇతర విపక్షాలు కుట్రలు చేస్తున్నాయని బీజేపీ మండిపడింది. దేశ ఆర్థిక సంస్థలపై దాడులు చేస్తున్న ఈ పార్టీలకు, విదేశీ సంస్థలతో ఎలాంటి సంబంధం ఉందో చెప్పాలని బీజేపీ ఎంపీ సుధాంశు త్రివేది డిమాండ్ చేశారు.

## పల్లెలకు మళ్లీ ఎన్ని'కళ'

సంబంధించి సిబ్బంది కేటాయిం పుపై ఎన్నికల సంఘం గతంలోనే మార్గద ర్శకాలు జారీ చేసింది. వాటి ప్రకారం.. ఒక్కో వార్డుకు ఒక పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నారు. ఓటర్ల ప్రాతిపదికన పోలింగ్ కేంద్రాలకు ప్రిసై డింగ్ అధికారి, పోలింగ్ అధికారులను కేటాయించనున్నారు. 200 ఓట్ల లోపు ఉన్న పోలింగ్ కేంద్రాలకు ఒక ప్రిసైడింగ్ అధికారి, ఒక పోలింగ్ అధికారి, 200-400 ఓట్లు ఉన్న కేంద్రాలకు ఒక ప్రిసైడింగ్ అధికారి, ఇద్దరు పోలింగ్ అధికారులు, 650 పైన ఓట్లు ఉన్న కేంద్రాలకు ఒక ప్రిసైడింగ్ అధికారి, ముగ్గురు పోలింగ్ అధికారులు విధులు నిర్వర్తించనున్నారు. 650 ఓట్లు పైన ఉన్న గ్రామాల్లో రెండు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఎన్నికల సంఘం గత ఏడాది డిసెంబరులో సూచించింది. - 2024 ఫిబ్రవరి 1తో సర్పంచులు, వార్డు సభ్యుల పదవీకాలం ముగిసింది. తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం ప్రకారం పదవీకాలం పూర్తి అయ్యే లోపే ఎన్నికలు పూర్తి చేయాల్సి ఉంటుంది. 2019 జనవరిలో నెలలో జనగామ జిల్లాలోని పంచాయతీలకు ఎన్నికలు జరగగా ఐదేళ్ల తర్వాత సరిగ్గా అదే జనవరి లోపు ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. కానీ.. అసెంబ్లీ ఎన్నికలు, కొత్త ప్రభుత్వం కావడంతో పంచాయతీ ఎన్నికల నిర్వహణ సాధ్యం కాలేదు. ఆ తర్వాత పార్లమెంట్ ఎన్నికలు రావడంతో మరింత ఆలస్యం అయింది. కాగా.. ఎన్నికల నిర్వహణకు సంబంధించి జిల్లాల అవసరమయ్యే పోలింగ్ సిబ్బంది, గత ఎన్నికల్లో ఓటర్లు, ప్రస్తుత ఓటర్లు, గత ఎన్నికల సందర్భంగా వార్డులకు, సర్పంచి పదవి ఉన్న రిజర్వేషన్ ఏంటన్న అంశాలపై ఎన్నికల సంఘం కలెక్టర్ల నుంచి గత ఏడాది డిసెంబరులోనే నివేదిక కోరింది. దీంతో జిల్లాలో పనిచేస్తున్న ఉద్యోగులను శాఖల వారీగా, పే స్కేల్ వారీగా వర్గీకరణ చేసి 'తెలంగాణ-పోల్'(టీఈ-పోల్) వెబ్‌సైట్‌లో నిక్షిప్తం చేశారు. ఉద్యోగుల వివరాలతో పాటు 2009, 2014, 2019 పంచాయతీ ఎన్నికల్లో వార్డులు, గ్రామాల వారీగా కేటాయించిన రిజర్వేషన్ వివరాలను ఈనెల 30 లోగా 'పీపీఆర్ఎస్' మాడ్యూల్‌లో గత ఏడాది పొందుపరిచారు. తాజాగా సీఎం రేవంత్‌రెడ్డి సైతం ఎన్నికల నిర్వహణపై ఆదేశాలు ఇవ్వడంతో పంచాయతీ ఎన్నికలు త్వరలోనే జరగనున్నాయనే ప్రచారం జరుగుతోంది. సెప్టెంబరు మొదటి వారంలో షెడ్యూల్ వచ్చి సెప్టెంబరు మూడో వారంలో ఎన్నికలు జరిగే అవకాశం ఉందని పలువురు భావిస్తున్నారు. దీనిపై ప్రభుత్వం నుంచి అధికారికంగా స్పష్టత రావాల్సి ఉంది.

## హైదరాబాద్‌లో అమెజాన్ వెబ్ సర్వీసెస్ విస్తరణ..

హైదరాబాద్‌ను వ్యూహాత్మక ప్రాంతంగా ఎంచుకుంది. ఇక్కడ ఇప్పటికే మూడు అతిపెద్ద డేటా సెంటర్లు పనిచేస్తున్నాయి. అమెజాన్ ప్రతినిధులతో సమావేశం అనంతరం మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. అమెజాన్‌తో చర్చలు విజయవంతమయ్యాయని తెలిపారు. హైదరాబాద్‌లో వారి లక్ష్యాలను విజయవంతం చేసేందుకు ప్రోత్సహకాలు అందించడంతోపాటు పూర్తిగా సహకరిస్తామని తెలిపారు. పెట్టుబడులను ఆకర్షించటమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి విదేశీ పర్యటన కొనసాగుతోంది. ఇందులో భాగంగా ఐటీ మంత్రి శ్రీధర్ బాబు.. అమెజాన్ వెబ్ సర్వీసెస్ ప్రతినిధులతో భేటీ అయ్యారు. కాగా, తెలంగాణలో డేటా సెంటర్ కార్యకలాపాలపై వారితో చర్చలు జరిపారు.ఇప్పటికే తెలంగాణలో అమెజాన్ కంపెనీ కార్యకలాపాలను విస్తరించింది. ప్రపంచంలోనే అమెజాన్ కంపెనీకి చెందిన అతిపెద్ద కార్పొరేట్ భవనం హైదరాబాద్‌లో ఉంది. గత ఏడాది అమెజాన్ డెడికేటెడ్ ఎయిర్ కార్గో నెట్‌వర్క్ 'అమెజాన్ ఎయిర్' ప్రారంభించింది. అమెజాన్ వెబ్ సర్వీసెస్‌కు ) సంబంధించి హైదరాబాద్‌లో మూడు డేటా సెంటర్లు ఇప్పటికే పనిచేస్తున్నాయి.వ్యాపార విస్తరణకు సన్నాహాలు..అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మిషన్ లెర్నింగ్ ఆధారిత సేవలతో కొత్త హైపర్ స్కేల్ డేటా సెంటర్‌తో పాటు తమ వ్యాపారాన్నివిస్తరించే ఆలోచనలను ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులు పంచుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. అమెజాన్‌తో చర్చలు విజయవంతమయ్యాయని ప్రకటించారు. ప్రభుత్వం తరపున తగినంత సహకారంతో పాటు ఉత్తమమైన ప్రోత్సాహకాలు అందిస్తామని వారికి హామీ ఇచ్చినట్లు చెప్పారు. రాష్ట్రంలో భారీ విస్తరణకు కంపెనీ మందుకు వస్తుందనే ఆశాభావం వ్యక్తం చేశారు.అమెజాన్ వెబ్ సర్వీసెస్ వైస్ ప్రెసిడెంట్ కెర్రీ పర్సన్ మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో తమ క్లౌడ్ సదుపాయాలను మరింత విస్తరించే అవకాశాలపై ఆనందం వ్యక్తం చేశారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో అమెజాన్ వెబ్ సర్వీసెస్ క్లౌడ్ సేవల వృద్ధికి హైదరాబాద్ కీలక పాత్ర పోషిస్తుందనే అభిప్రాయం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం డిజిటల్ వృద్ధిలో ఆశించిన లక్ష్యాలను అందుకునేందుకు తమ కంపెనీ భాగస్వామ్యం తప్పకుండా ఉంటుందన్నారు.

## కాలువల్లోకి నీటిని విడుదల చేయండి - హరీశ్ రావు

ఎస్ ఈ బస్వరాజ్, ఈఈ గోపాల కృష్ణ తో హరీష్ రావు ఆదివారం ఉదయం ఫోన్ లో మాట్లాడారు.. ప్రస్తుతం రంగనాయక సాగర్ లో 2.3 నీరు ఉంది. 3టి ఎంసిల పూర్తి సామర్థ్యం నీటిని నింపాలన్నారు.రిజర్వాయర్ ల నుండి కాలువలకు నీటిని విడుదల చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని కోరారు. అదేవిదంగా కెనాల్స్ లలో మట్టి, పిచ్చి గడ్డి తుంగ పెరుక పోయిందని వెంటనే తొలగించాలని చెప్పారు. త్వరితగతిన కాలువల్లోకి నీటిని విడుదల చేసి రైతుంగానికి పంటల సాగుకు నీరందించాలని అధికారులను కోరారు.రెండు పిల్లర్లు కూలితే కాళేశ్వరమే కూలినట్లు ప్రచారం చేశారని మండిపాటుబీజేపికి ఆంధ్రా తీపి అయితే.. తెలంగాణ చేదు అయిందా? అని ఎమ్మెల్యే హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణకు కాంగ్రెస్, బీజేపీలు తీరని అన్యాయం చేశాయని విమర్శించారు. సిద్దిపేటలో సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్, బీజేపీ తెలంగాణను దారుణంగా మోసం చేశాయన్నారు. ఆరు గ్యారెంటీల పేరుతో అబద్దాలు చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని మండిపడ్డారు. కాంగ్రెస్, బీజేపీలకు చెరో 8 ఎంపీ సీట్లను ఇస్తే తెలంగాణకు చేసిందేమీ లేదన్నారు.కాంగ్రెస్ పార్టీ ఏ హామీని అమలు చేయడం లేదని విమర్శించారు. మహిళలకు రూ.2500, పెన్షన్ పెంపు వంటి హామీలను నెరవేర్చలేదన్నారు. బెల్ట్ దుకాణాలను బంద్ చేస్తానన్న కాంగ్రెస్ ఇప్పుడు మళ్లీ గల్లీకో బెల్ట్ దుకాణం తెరిచిందన్నారు. మద్యం విషయంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు విమర్శలు చేసిన కాంగ్రెస్ ఇప్పుడేం చేస్తుందని నిలదీశారు. మద్యంపై బడ్జెట్‌లో గత ఏడాది కంటే ఈసారి రూ.7,300 కోట్లు ఎక్కువగా పెంచారన్నారు.ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు ఇస్తానని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, ఆ హామీ ఎక్కడకు పోయిందో చెప్పాలన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో కాంగ్రెస్ నేతలు అబద్దాలు ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. మేడిగడ్డలో రెండు పిల్లర్లు కూలిపోతే కాళేశ్వరం ప్రాజెక్టే కూలిపోయినట్లుగా ప్రచారం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరం కూలిపోతే రంగనాయకసాగర్‌లోకి నీళ్లు ఎలా వచ్చాయో చెప్పాలన్నారు.

## ఐఐటీ హైదరాబాద్‌లో డ్రైవర్ లెస్ టెక్నాలజీ రెడీ

**- 'అటానమస్' సాంకేతికతను వాడుకోవాలంటూ స్టార్టప్**

**- కంపెనీలకు ఆహ్వానం**

**నోటిఫికేషన్ జారీ చేసిన పరిశోధన విభాగం టిహాన్**

**- ఇప్పటికే ఐఐటీ ప్రాంగణంలో డ్రైవర్ లెస్ వాహనాల వినియోగం**

**హైదరాబాద్ :** డ్రైవర్ అవసరం లేకుండా వాటంతట అవే వాహనాలు నడిచే సాంకేతికతను ఐఐటీ హైదరాబాద్ పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసింది. ఈ డ్రైవర్ లెస్ (అటానమస్ నావిగేషన్ డేటా అక్విజిషన్ సిస్టం) టెక్నాలజీని వినియోగించుకునేందుకు స్టార్టప్ కంపెనీలు ముందుకు రావాలంటూ నోటిఫికేషన్ జారీ చేసింది. ఐఐటీ లోని ప్రత్యేక పరిశోధన విభాగం 'టెక్నాలజీ ఇన్నోవేషన్ హబ్ ఆన్ అటానమస్ నావిగేషన్ (టిహాన్)' ఈ సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేసింది.ఇప్పటికే ఈ సాంకేతికతతో కూడిన డ్రైవర్ లెస్ వాహనాలను ఐఐటీహెచ్‌లో వినియోగిస్తున్నారు. ఈ వాహనాలు ప్రధాన గేటు నుంచి వర్సిటీ లోని అన్నిచోట్లకు విద్యార్థులు, అధ్యాపకులను చేరవేస్తున్నాయి. అమెరికా వంటి అభివృద్ధి చెందిన దేశాల్లో టెస్లా వంటి డ్రైవర్ లెస్ వాహనాలు అందుబాటులో ఉన్నాయి. సాధారణ పౌరులు కూడా వాటిని వినియోగిస్తున్నారు. అయితే అక్కడి రోడ్లు, ప్రత్యేక ఫుట్‌పాత్‌లు, ట్రాఫిక్ సిగ్నలింగ్ వ్యవస్థ, ట్రాఫిక్ నిబంధనలు, ఇతర అంశాలకు మన దేశానికి బాగా తేడా ఉంటుంది.

ఈ క్రమంలో మన దేశంలో రోడ్లు, ట్రాఫిక్ వ్యవస్థ, పాదచారులకు అనుగుణంగా 'అటానమస్' వాహనాల సాంకేతికతను టిహాన్ అభివృద్ధి చేసింది. ఇందుకోసం ఆధునిక రాడార్లు, త్రీడీ టెక్నాలజీ, అల్గారిథమ్‌లను వినియోగించింది. వర్సిటీ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్, కంప్యూటర్ సైన్స్, ఇంజనీరింగ్, మెకానికల్, ఏరోస్పేస్, సివిల్, మేథమెటిక్స్, డిజైన్స్ వంటి వివిధ విభాగాల పరిశోధక విద్యార్థులు ఈ ప్రాజెక్టులో పాలుపంచుకుంటున్నారు

## ఫారిన్ బ్యూటీలా మురిపిస్తోన్న
# సీతమ్మ!



గ్లామర్ వరల్డ్ లో అందాల భామల మధ్య పోటీ ఎలా ఉంటుందన్నది చెప్పాల్సిన పనిలేదు. ఎవరైనా నిత్య నూతనంగా కనిపించాల్సిందే. అందులోనూ తాము సంథింగ్ స్పెషల్ అనిపించాలి. నలుగురి దారిలో వెళ్లడం కాదు. నలుగురు మన దారిలో నడిచేలా చేసినప్పుడే సక్సెస్ అవుతాం. భామల మధ్య పోటీని తట్టుకుని నిలబడాలంటే? ఎలివేషన్ పరంగా ఎంతో చేయాల్సి ఉంటుంది. సక్సెస్ క్రేజ్ని తెలివిగా రెట్టింపు చేసు కుంటుంది. ఫ్యాషన్ వరల్డ్ లో తానో బ్రాండ్ అని ఇప్పటికే చాలా సందర్భాల్లో ప్రూవ్ చేసింది. డిఫరెంట్ డిజైనర్ కాస్ట్యూమ్స్ లో కృతికి పోటీ ఉంటుందా? అనిపించింది. తాజాగా అమ్మడు మరోసారి నెటి జనుల దృష్టిని ఆకర్షించే లుక్ తో వచ్చేసింది. ఇదిగో ఇక్కడిలా ఏకంగా విదేశీ మోడల్స్ నే తలపించింది. అమ్మడు కటౌట్ కి తగ్గ దుస్తులు ధరించి అచ్చంగా ఫారిన్ బ్యూటీ ఫీల్ తీసుకొచ్చింది. నడుం దగ్గర నుంచి కాళ్ల వరకూ ధరించిన పీస్..మ్యాచింగ్ టాప్ లో ధరించిన స్కిన్ టైట్ బ్లౌజ్ లో మోడ్రన్ బ్యూటీలా హైలైట్ అవుతుంది. ఇక అమ్మడి హెయిర్ స్టైల్ అయితే ఏకంగా రష్యన్ బ్యూటీనే తలపిస్తుంది. గోల్డ్ కలర్ సిల్కీ హెయిర్ స్టైల్ లో వావ్ అనిపిస్తుంది. బ్యాక్ గ్రౌండ్ ఎరుపు రంగు లొకేషన్ కృతిని మరింత ప్రకాశవంతంగా మలిచింది. స్థానంలో ఈ హీరోకే ఛాన్స్ కాళ్లకు హైహీల్స్ ధరించి..రెండు చేతులు చాచి వివిధ భంగిమల్లో కెమెరాకి ఫోజులిచ్చింది. ప్రస్తుతం ఈ ఫోటో నెట్టింట వైరల్ అవుతుంది. కృతిని ఇలాంటి ఫోజులో అభిమానులు ఇంతవరకూ చూడలేదు. దీంతో ఆ ఫోటో సంథింగ్ స్పెషల్ అంటూ కామెంట్లు పెడుతున్నారు. ఇటీవలే ది క్రూతో అమ్మడు మరో సక్సస్ ఖాతాలో వేసుకున్న సంగతి తెలిసిందే.

# నిహారిక కొణిదెల 'కమిటీ కుర్రోళ్ళు' హిట్టా ఫ్లాపా?




మెగా డాటర్ నిహారిక కొణిదెల నటిగా కొనసాగుతూనే నిర్మాతగాను రాణిస్తున్నారు. తాజాగా నిహారిక నిర్మించిన 'కమిటీ కుర్రోళ్ళు' థియేటర్లలోకి విడుదలై విజయం సాధించింది. నూతన దర్శకుడు యదు వంశీ అద్భుత స్క్రీన్ ప్లే ఈ సినిమా విజయానికి సహకరించిందనేది టాక్. చిన్ననాటి జ్ఞాపకాల ఆధారంగా అద్భుత కథతో ఈ చిత్రం తెరకెక్కింది. గోదావరి ప్రాంతంలోని అందమైన బ్యాక్ డ్రాప్ లో ఈ చిత్రం తెరకెక్కింది. ఇందులో జాతర సన్నివేశాలు సహా ప్రతిదీ ప్రత్యేకతతో ఆకట్టుకున్నాయి. అనుభవజ్ఞులైన నటీనటులు యువతరంతో కలిసి నటించారు. 'కమిటీ కుర్రోళ్ళు' బాక్సాఫీస్ వద్ద అంచనాలను అందుకుంది. 2.06 కోట్లకు పైగా రెండవ రోజు వసూళ్లతో ఇప్పటికే 3.69 కోట్ల మేర అద్భుతమైన ఓపెనింగ్ లను తెచ్చింది. ఈ విజయం పరిశ్రమలో కొత్త బెంచ్‌మార్క్‌ని సెట్ చేసింది. నటీనటుల ప్రతిభ, దర్శకుడి పనితనం, అనుదీప్ దేవ్ ఆత్మీయ సంగీతం, రాజు ఎదురోలు అద్భుతమైన సినిమాటోగ్రఫీ మూవీలో భావోద్వేగ స్థాయిలను పెంచాయి. దృశ్యపరంగా శ్రవణపరంగా ప్రేక్షకులను లీనం చేయడంలో ఆ ఇరువురూ సక్సెసయ్యారు. వెంకట సుభాష్ చీర్ల -కొండల్ రావు అడ్డగళ్ల రాసిన చమత్కారమైన, ప్రామాణికమైన సంభాషణలు కథనంలో బిగిని పెంచాయి.

పాత్రలకు ప్రామాణికతను జోడించాయి. స్థానంలో ఈ హీరోకే ఛాన్స్ ఇది ఒరిజినల్ కథల శక్తిని, కొత్త ప్రతిభ సామర్థ్యాన్ని ప్రదర్శించింది. సంప్రదాయేతర కథనాలను అన్వేషించడానికి, తెలుగు ప్రేక్షకుల వివేచనాత్మక అభిరుచిని విశ్వసించడానికి ఇలాంటి విజయం ప్రేరణగా పనిచేస్తుంది. యదు వంశీ ఇలాంటి ఒక సినిమాతో దర్శకుడిగా అరంగేట్రం చేయడం చెప్పుకోదగ్గ విజయం.

అన్ని వయసుల ప్రేక్షకులను ఆకట్టుకునేలా కథను రూపొందించడం అతడి ప్రతిభకు నిదర్శనం. కమిటీ కుర్రోళ్ళుకేవలం సినిమా మాత్రమే కాదు.. ఇది తెలుగు చిత్ర పరిశ్రమపై శాశ్వత ప్రభావాన్ని చూపిన సాంస్కృతిక దృగ్విషయం అని విశ్లేషిస్తున్నారు. వంశీ నందిపాటి కమిటీ కుర్రోళ్ళు చిత్రాన్ని థియేట్రికల్ గా రిలీజ్ చేస్తోంది. సందీప్ సరోజ్, యశ్వంత్, ఈశ్వర్, త్రినాధ్, ప్రసాద్ బెహరా తదితరులు నటించారు. రాధ, తేజస్వీ రావు, టీనా శ్రావ్య, విశిక, షణ్ముఖి తదితరులు నటించారు. పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్, శ్రీ రాధా దోమదర్ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మించాయి.

# రాజమౌళి మూవీలో మహేష్ గెటప్ ఇదే



సూపర్ స్టార్ మహేష్ బాబు- రాజమౌళి కాంబినేషన్ మూవీపై సర్వత్రా ఉత్కంఠ నెలకొన్న సంగతి తెలిసిందే. ఈసారి పాన్ ఇండియా కాదు.. పాన్ వరల్డ్ మార్కెట్ నే ఢీకొడుతున్నారని అభిమానులు ముచ్చటించుకుంటున్నారు. దక్షిణాఫ్రికా అడవుల్లో సాగే ఫారెస్ట్ అడ్వెంచర్ మూవీ ఇదని, కామెరూన్ తెరకెక్కించిన 'ఇండియానా జోన్స్' లైన్‌లో ఆద్యంతం థ్రిల్ కి గురి చేస్తుందని రచయిత విజయేంద్ర ప్రసాద్ ఇప్పటికే స్పష్టతనిచ్చారు. నదిలో భర్తతో విహారం! ఈ సినిమా రెగ్యులర్ చిత్రీకరణ త్వరలో ప్రారంభం కానుంది. ఇప్పటికే ప్రీప్రొడక్షన్ స్వింగ్ లో ఉంది. వర్క్ షాప్ లు పూర్తయ్యాయి. ఈ నెలాఖరు లేదా వచ్చే నెలలో సినిమా చిత్రీకరణ ప్రారంభమవుతుందని కథనాలొస్తున్నాయి. అయితే ఇంతలోనే సూపర్ స్టార్ మహేష్ జైపూర్ (రాజస్థాన్) ట్రిప్ లో కనిపించారు. ఆయన మేకోవర్ కి సంబంధించిన ఫోటోగ్రాఫ్స్ ఇప్పుడు ఇంటర్నెట్ లోకి లీకయ్యాయి. ఈ లీక్డ్ ఫోటోల్లో మహేష్ లుక్ నిజంగా అభిమానులను ఆశ్చర్యపరిచింది.మహేష్ కొత్త సినిమాలో పూర్తిగా లాంగ్ హెయిర్ స్టైల్ తో కనిపించనున్నాడని అర్థమవుతోంది. ఇది ఒక రకంగా ఫ్రీలుక్ అని భావించాల్సి ఉంది. పర్ఫెక్ట్ ఫిట్ రూపం కోసం మహేష్ జిమ్ లో నిరంతరం కసరత్తులు చేస్తున్నాడు. ఇప్పటికే బాడీ షేప్‌లు మారాయి. స్లిమ్ లుక్ ఆకర్షణీయంగా కనిపిస్తోంది. అలాగే తన గిరజాల జుత్తుకు పోనీ టెయిల్ ముడి వేసి ఉంది. బాగా పెరిగిన గడ్డం మీసకట్టుతో అతడి రూపమే పూర్తిగా మ్యాన్లీగా మారిపోయింది. సింపుల్ టీషర్ట్-డెనిమ్స్ లో ఈ కొత్త రూపం నిజంగా ఫ్యాన్స్ కి స్పెషల్ ట్రీట్ అనడంలో సందేహం లేదు. నిజానికి ఒక అంతర్జాతీయ స్టార్ కి ఉండాల్సిన అన్ని క్వాలిటీస్ మహేష్ లో ఉన్నాయి. ఇప్పుడు తన ఫేవరెట్ టామ్ క్రూజ్ తో పోటీపడే సాహసవిన్యాసాలను అతడు ప్రదర్శించాల్సి ఉంటుంది. ఫారెస్ట్ అడ్వెంచర్ తో ఇంటర్నేషనల్ స్టాండార్డ్ ఉన్న నటుడు భారతదేశం నుంచి టాలీవుడ్ కేరాఫ్ గా పుట్టాడంటూ మహేష్ గురించి చర్చ జరగాలని అభిమానులు కోరుకుంటున్నారు. జక్కన్న నుంచి అప్ డేట్ కోసం ఇప్పుడు అందరూ వెయిటింగ్. ఈ ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం కానుకగా మహేష్ - రాజమౌళి టీమ్ నుంచి అప్ డేట్ వస్తుందని ఎదురు చూస్తున్నారు.

# డబుల్ ఇస్మార్ట్.. డబుల్ ట్విస్ట్..



రామ్ పోతినేని, పూరి జగన్నాథ్ కాంబినేషన్ లో ఆగష్టు 15న ప్రేక్షకుల ముందుకి రాబోతున్న చిత్రం డబుల్ ఇస్మార్ట్. భారీ బడ్జెట్ తో పూరి కనెక్ట్స్ బ్యానర్ పై ఛార్మి కౌర్, పూరి జగన్నాథ్ ఈ చిత్రాన్ని పాన్ ఇండియా ప్రాజెక్ట్ గా నిర్మించారు. ఇప్పటికే ఈ మూవీ నుంచి వచ్చిన సాంగ్స్, ట్రైలర్ కి మంచి రెస్పాన్స్ వచ్చింది. మూవీ ప్రమోషన్స్ ని కూడా స్ట్రాంగ్ గా చేస్తున్నారు. కచ్చితంగా డబుల్ ఇస్మార్ట్ మూవీతో బ్లాక్ బస్టర్ కొట్టాలనే కసితో అందరూ వర్క్ చేసినట్లు తెలుస్తోంది. పూరి జగన్నాథ్ తిరిగి బౌన్స్ బ్యాక్ కావడానికి డబుల్ ఇస్మార్ట్ సక్సెస్ చాలా అవసరం. వరుసగా రెండు బిగ్గెస్ట్ డిజాస్టర్స్ అందుకున్న రామ్ పోతినేనికి కూడా ఈ మూవీతో హిట్ పడాల్సిందే. ఛార్మి కౌర్ కూడా నిర్మాతగా నెక్స్ట్ ప్రాజెక్ట్స్ అగ్రెసివ్ గా చేయాలంటే ఈ సినిమా సక్సెస్ ఒక్కటే మార్గం. మణిశర్మ డబుల్ ఇస్మార్ట్ చిత్రానికి బెస్ట్ మ్యూజిక్ అందించారు. మళ్ళీ కమర్షియల్ మ్యూజిక్ డైరెక్టర్ గా మార్కెట్ లో పోటీ పడాలంటే డబుల్ ఇస్మార్ట్ తో బ్లాక్ బస్టర్ కచ్చితంగా కొట్టాలి.ఇలా ఈ సినిమాకి వర్క్ చేసిన ప్రతి ఒక్కరికి డబుల్ ఇస్మార్ట్ మూవీ అనేది చాలా కీలకంగా మారింది. ఇదిలా ఉంటే ఈ సినిమాకి సంబందించిన ఇంటరెస్టింగ్ ఫ్యాక్టర్స్ బయటకి వస్తున్నాయి. ముంబైకి చెందిన ఓ వ్యాపారవేత్త తన మెమొరీ తన పిల్లలకి ఉపయోగపడాలని వేరొకరి బాడీలోకి ట్రాన్స్ ఫర్ చేయాలని అనుకుంటాడు. ఇస్మార్ట్ శంకర్ మీద క్లీనికల్ ట్రైల్ చేసి అతని బాడీలోకి తన మెమొరీని పంపించుకోవాలని ప్లాన్ చేస్తాడు. దాంతో అతన్ని బిజినెస్ మెన్ గ్యాంగ్ వెంటాడుతూ ఉంటాడు. తనని తాను ఎలా కాపాడుకున్నాడు అనేది మూవీ మెయిన్ స్టోరీగా ఉంటుందంట. ఈ మూవీ క్లైమాక్స్ లో ఇంటరెస్టింగ్ ట్విస్ట్ ని పూరి జగన్నాథ్ పెట్టారంట. పార్ట్ 3కి సరిపోయేలా ఈ ట్విస్ట్ ని హైలైట్ చేస్తారంట. అలాగే మూవీ ఎండింగ్ లో మరో హీరో క్యారెక్టర్ ఎంట్రీ ఉండేలా లీడ్ ని పూరి జగన్నాథ్ డిజైన్ చేసారనే టాక్ సోషల్ మీడియాలో నడుస్తోంది. కథ గురించి, సినిమాలో క్లైమాక్స్ ట్విస్ట్ ల గురించి ప్రచారం జరుగుతున్న వాటిలో ఎంత వరకు వాస్తవం ఉంది అనేది మాత్రం తెలియదు. మరి పూరి ఎలాంటి ట్విస్ట్ ఇస్తాడో చూడాలి.

## డాడీ మీద కోపంతోనే
# 'మీనన్'ని లేపేసా!



మలయాళం బ్యూటీ సంయుక్తా మీనన్ గురించి పరిచయం అవసరం లేదు. 'భీమ్లా నాయక్' తో ఎంట్రీ ఇచ్చిన అమ్మడ కెరీర్ టాలీవుడ్ లో తిరుగు లేకుండా సాగిపోతుంది. 'బింబిసార', 'సార్', 'విరూపాక్ష' లాంటి హిట్ సినిమాలతో అమ్మడి క్రేజ్ మరింత పెరిగింది. అన్నింటిని మించి ఆరంభంలోనే స్టార్ డైరెక్టర్ త్రివిక్రమ్ ప్రశంసలందుకునే ఎంట్రీ ఇచ్చింది. ఆయన ఆశీర్వాదం కూడా కలిసొచ్చింది. 2024 లో మాత్రం రిలాక్స్ అవుతుంది. కొత్త సినిమాల విషయంలో ఆచితూచి అడుగులు వేస్తోంది. ఈ క్రమంలోనే కొత్త సినిమాలకు సైన్ చేయలేదు. అయితే నిఖిల్ తో మాత్రం పాన్ ఇండియా సినిమా 'స్వయంభూ'లో నటిస్తోంది. తాజాగా బాలీవుడ్ కి కూడా ప్రమోట్ అయింది. ఇలా కెరీర్ పరంగా సంయుక్తా మీనన్ ఎలాంటి ఢోకాలేదు. అయితే వ్యక్తిగత జీవితంలో మాత్రం మనసు గాయపడిన సందర్భం గుర్తు చేసుకుంది. సంయుక్తా మీనన్ నుంచి 'మీనన్' పేరును తొలగించింది. అయితే ఇలా మీనన్ ని తొలగించడంపై నేరుగా ఆమెనే ప్రశ్నించడంతో ఆసక్తికర సమాధానం చెప్పింది. 'అమ్మ నాన్న విడిపోయారు. అమ్మ అంటే ఎంతో ఇష్టం. అంతే గౌరవం. తన ఫీలింగ్స్ అన్నింటిని గౌరవించి పేరులో నుంచి సర్ నేమ్ తీసేసాను. నేను ఆడ, మగ సమానం అనే నమ్ముతానం. ఎవరూ ఎక్కువ కాదు..తక్కువ కాదు. నా జీవితంలో అలాంటి సందర్భం ఎదురైందని పురుషలందరి విషయంలో ఒకేలా ఉండటం అన్నది పెద్ద తప్పు. నా కుటుం బంలో జరిగిన సంఘటన అంత వరకే పరిమితం. అంతకు మించి తప్పుగా భావించాల్సిన పనిలేదు' అని తెలిపింది.